నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

వరంగల్ హనుమకొండ

సోమవారం 23 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 23, 2023 | WARANGAL HANUMAKONDA | 3




కాశీబుగ్గలోని మణికంఠ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

- జిల్లాల్లో వైభవంగా సద్దుల బతుకమ్మ
- ఊరూరా ఆడబిడ్డల సంబురం
- చెరువులు, బతుకమ్మ ఘాట్లలో నిమజ్జనం
- గౌరమ్మా.. మళ్లీ రావమ్మా.. అంటూ వీడ్కోలు

- లోపలి పేజీల్లో



# పూల వనం



సద్దుల బతుకమ్మ వేళ ఆడబిడ్డల ఆటాపాటలతో కోలాహలంగా పద్మాక్షి ఆలయం

సద్దుల బతుకమ్మ సంబురం అంబరాన్నంటింది. ఊరూరా ఆడబిడ్డల ఆటాపాటలతో పూల పండుగ ఆదివారం వైభవంగా జరిగింది. తీరొక్క పూలతో పేర్చి 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో..', 'ఒక్కేసి పువ్వేసి చంద మామ..' పాటలతో వీధులు, మైదానాలు హోరెత్తగా ఆ ప్రాంతమంతా పూలవనాన్ని తలపించింది. డీజేలో పాటలకు అనుగుణంగా యువతులు కోలాటాలతో ఉత్సాహంగా ఆడిపాడారు. అనంతరం చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసి 'గౌరమ్మా.. వెళ్లి రావమ్మా..' అంటూ వీడ్కోలు పలికారు. ఆ తర్వాత ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకొని సత్తుపిండిని ఒకరికొకరు పంచుకున్నారు.

*- నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్ 22*



మహిషాసురమర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్న భద్రకాళీ అమ్మవారు

## మహిషాసురమర్దిని అలంకారంలో భద్రకాళి

10

ఉదయం భద్రపీఠ సేవ, సాయంత్రం అశ్వవాహన సేవ

ఎనిమిదో రోజుకు చేరిన శరన్నవరాత్రి ఉత్సవాలు

భక్తులకు సకల సౌకర్యాలు : ఈవో శేషభారతి

## బీజేపీలో అసంతృప్తి సెగలు

- పశ్చిమ టికెట్ దక్కకపోవడంతో రాకేశ్‌రెడ్డి వర్గం ఏడుపులు
- ఉమ్మడి జిల్లాలో 9 సీట్లకు అభ్యర్థులు
- ఇల్లందు, భద్రాచలం సీట్లకు సైతం..
- పెండింగ్‌లో మిగిలిన స్థానాలు

IV

## రేవంత్ రెడ్డి ఒక బ్రోకర్, చీటర్

- కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రజలకు మళ్లీ కష్టాలే..
- ఈ నెల 27న మానుకోట, భట్టుపల్లికి సీఎం కేసీఆర్
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- మానుకోట రాళ్లకు ఉన్న పౌరుషం బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు లేదు
- రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్
- సభాస్థలి, హెలీప్యాడ్ ఏర్పాట్ల పరిశీలన
- పాల్గొన్న ఎమ్మెల్యేలు అరూరి, శంకర్ నాయక్, డీసీసీబీ చైర్మన్ మార్నేని

రేవంత్‌రెడ్డి ఒక బ్రోకర్, చీటర్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రజలకు మళ్లీ కష్టాలేనని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. ఆదివారం మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో కలిసి మంత్రి ఎర్రబెల్లి మానుకోటలో, ఎమ్మెల్యే అరూరి రమేశ్‌తో కలిసి భట్టుపల్లిలో సభాస్థలి, హెలీప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలకు పోటీ చేసేందుకు అభ్యర్థులే కరువయ్యారని ఎద్దేవా చేశారు. ఈ నెల 27న మానుకోట, భట్టుపల్లి(వర్ధన్నపేట సెగ్మెంట్)లో జరుగనున్న ప్రజా ఆశీర్వాద సభలను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. మంత్రి సత్యవతిమాట్లాడుతూ.. మానుకోట రాళ్లకు ఉన్న పౌరుషం కూడా బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు లేదు అని విమర్శించారు.

*- మహబూబాబాద్(నమస్తే తెలంగాణ)/ హనుమకొండ/మడికొండ, అక్టోబర్ 22*

IV



మడికొండ : సభా స్థలిని పరిశీలిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పక్కన ఎమ్మెల్యే అరూరి రమేశ్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు



హనుమకొండ చౌరస్తా : 10వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

## కాంగ్రెస్‌కు వారెంటీ.. పథకాలకు గ్యారెంటీ లేదు

- ఆ పార్టీలో ప్రతి జిల్లా నుంచి ఒక్కో ముఖ్యమంత్రి అభ్యర్థి
- మూడోసారి బీఆర్ఎస్ గెలుపు పక్కా..
- అభివృద్ధి ఫలాలే పార్టీకి ఆశీర్వాదం
- చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- పశ్చిమ నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం

10